# అత్తల పార్లమెంటు

శ్రీ మాచిరాజు సుబ్బారావు

[స్థలం : పార్లమెంటు భవనము నే వెంకాయమ్మగారి పెంకుటిభవంతి.]

[సమయం : సాయంత్రం నాలుగంటల వేళ.]

(వెంకాయమ్మగారు యింటిలోనుంచి వస్తుంది.)

సుబ్బాయమ్మ : ఏమండీ! వెంకాయమ్మ గారూ! పనులైనాయా!

వెం : ఆ! ఏం పనుల్లెండి. అవుతయ్. తొందరేం! రోజూ వుండేవేగా! రండి లోపలకు.

సు : వెళతానండి! పనులేమి కాలేదు. అయినా నీకేంలే అమ్మ. మహారాజువి. నీకోడలు కూర్చోపెట్టి అన్ని పనులు చేసుకుపోతుంది. మాకా భాగ్యంలేదుగా! (లోపలికొచ్చి చాపమీద కూర్చుంటుంది)

వెం : (నిట్టూర్పుతో) ఆ! నాసుఖం అడగక్కర్లే. అదిగాక నీకు మాత్రం సుఖంలేకేమమ్మా! కూర్చున్న చోటినుంచి లేవాల్సిన పనిలేదు. హాయిగా కృష్ణా! రామా! అంటూ కాలం వెళ్ళబుచ్చవచ్చు.

సు : ఏం సుఖంలెండి! మాకోడలు చూశారూ! పనిచేస్తుందేగాని వివరం తివరం ఉండదు. ముందు పనివెనక! వెనక పనిముందు చచ్చిపోతున్నా దానితో! చెపితే వినదు.

వెం : ఈకాలపు వాళ్లు మనమాటలు వింటారుటండీ! మనమేదో వాళ్ళని చెడగొట్టడానికి చెపుతున్నా మనుకొంటారు గాని వాళ్లు బాగుంటేనే గదండి మన బాగూను! మనమెన్ని చెప్పినా వాళ్ళ మంచికోసమే.

సు : ఆ సంగతివాళ్ళకు తెలిస్తే ఎందుకలా ప్రేలుతారు! మా కోడలుంది చూశారూ ప్రొద్దస్తమానం నాతో వాదన వేసుకుంటుంది. "అది గాదు యిది" అంటె చాలు ఎక్కడలేని కోపం వచ్చేస్తుంది.

(యింతలో ప్రక్కయింటిపార్వతమ్మ : మేలిముసుగు సరిచేసికొంటూ) యిదిగో! ఎవరా మాట్లాడేది. సుబ్బాయమ్మగారా! ఏమిటి విశేషం మాబజారుకొచ్చారు?

సు : ఆ! ఏదో అలా ఉబుసుపోక వెంకాయమ్మగారింటికి పోదామనుకొని వచ్చేశా! రావమ్మ పోదువుగాని.

పా : వస్తా. పనిగాలేదు. ఎక్కడ పని అక్కడే వుంది.

సు : అదేమిటమ్మా! కోడళ్లెక్కడి కెళ్లారు. నీవు పనిచేయడానికి?

పా : పెద్దదాణిగారు పుట్టింటికి వెళ్లారు. మొన్ననే రెండవ జమీందారిణికి జ్వరం వస్తోంటే నిన్న వాళ్ళన్నయ్యవచ్చి తీసుకెళ్లాడు. మూడవదాన్ని వాళ్ళ తమ్ముడు బారసాలయితే తీసుకెళ్లారు. యిక నాల్గవదానికి అసలుపనే చేతగాదు. పైగాదాని కెంతసేపటికి తన పోజులేమిటో తనేమిటో తప్ప యింటి విషయం పట్టించుకోదు. ఏటొచ్చీ నా చావుకొచ్చింది. మాయదారి కాపురం (చీమిడి తీసేస్తుంది)

వెం : అలా కూర్చుంటే నీకొడుకేమీ అనడుటమ్మా! అంత విడ్డూరంగా మాట్లాడుతావు.

పా : సరిపోయింది. వాడు అంటే దానికింతకళ్ళు నెత్తికొస్తవి! పైగా నేనేదయినా అనబోతే దాన్ని వెనకవేసుకవస్తాడు. వాడి అలుసు కనుక్కేనే దానికింతపొగరెక్కింది, (కళ్ళనీళ్లు తుడుచుకుంటుంది)

వెం : అవునుసుమా! అందుకే అన్నారు మనబంగారం మంచిదైతే కంసాలివాడేమి చేస్తాడని.

సు : ఆ! ఏమిటోలెండి! అడ్డాలనాడు బిడ్డలుకాని గడ్డాలనాడు బిడ్డలా! (కొంచెం ఆగి) యిదిగో ఎవరాపోయేదీ. మీనాక్షమ్మ గారా! రండి రండి.

మీ : వస్తా. పార్వతమ్మ వదినెగారింటి దాకా వెళ్లిరావాలి.

సు : పార్వతమ్మగారు యిక్కడే వున్నారు రండి.

మీ : ఔను చెప్మా! నా తెలివిమండా! అందరూ యిక్కడ చేరారు ఏం చేస్తున్నారు? (లోపలికి వస్తుంది)

సు : ఆ ఏదో యింట్లో బెడద కాసేపయినా వదిలించుకుందామని యిలా వచ్చాను.

మీ : అదిసరే గాని సుబ్బాయమ్మగారూ! నిన్న సాయంత్రం ఏమిటి మీ యింట్లో గొడవ.

సు : ఆ ఏముంది! అత్తా కోడళ్లగొడవే! అయినా మీరు చెప్పండమ్మా! నావల్ల తప్పుంటే నన్ను చెప్పుతో కొట్టినా పడుంటా.

పా : అసలు సంగతేమిటండోయ్. మాకు తెలియనే తెలియదే!

వెం : అవునవును నాకసలే తెలియదు. ఏం జరిగిందండీ!

సు : ఏముందీ! మా కోడలు ఏదో పుస్తకం చదువుతూ కూర్చుంది, ఒకటా గంటలయింది. నే నన్నానుగదా "ఒసేరే గంటల దాకా పుస్తకాలముందు కూర్చుంటే ఒక్కదాన్ని యింటెడు చాకిరీ ఎలా చేసేదే. లాంతరులైనా కొంచెం తుడవకూడదా" అన్నా. దానికొచ్చిందీ గొడవంతా!

మీ : దీంట్లో తప్పేముందండీ! అయినా ఆడదానికంత చదువెందుక యింటిపని, మొగుడు పని చేసికుంటె అదేచాలు.

పా : ఏమోనమ్మ మా కాలంలో యిలాంటి విడ్డూరాలెరగం. అయినా అప్పుడు యిటువంటివాటికి తీరికెక్కడుండేది.

వెం : కాలం మారినకొలదీ బుద్ధులు మారుతాయంటా రిందువల్లనే. వస్తానుండండి బియ్యం తెస్తా చేసుకోనైనా చేసికొందాం.

సు : అదేమిటమ్మా! వయసుది కోడలెక్కడికి పోయిందీ నీవు చేయడానికి!

వెం : ఆ! అది బియ్యంచేస్తే తగలడ్డట్లే వుంటయ్. సగంవడ్లు సగంరాళ్లూ నులి అలాగే వుంటాయి. అదేమిటే అంటే నా చేతకాదు అని పదిరోజు లసలే మానుకుంటుంది. గట్టిగా ఏమైనా అంటె ఏడుస్తూ కూర్చుని తిండి మానుకుంటుంది. ప్రతి రోజూ గంటన్నర సాగదీస్తేగాని భోజనానికి లేవదు, అడుగుతా! నా అవస్త!

పా : ఏమిటోనమ్మా! ఈ కాలంలో అందరూ ఒకేమాదిరి. ప్రతియింట్లో యివే గొడవలు. మొన్న కామాయమ్మగారి పెద్ద కోడలుండే అనసూయ పేత్తనాలకి వెళ్ళి సాయంత్రం దీపాలవేళ దాకా రాలేదట. ఎక్కడి కెళ్లావే అని అత్తగారడిగితే "నీ కెందుకా విషయం? నా యిష్టంవచ్చిన చోటికి కెళతాను!" అన్నదట. ఆ యిల్లాలు గోడుగోడున ఏడ్చింది.

సు : అదేమిటి చెప్మా! అదేం పోయే కాలం అంత భయంలేకండా అనేసిందా! కొడుకూరుకున్నాడా!

పా : ఊరుకున్నాడూ! ఆమాట వినే సరికి పెళ్లాన్ని ముక్క చీవాట్లుపెట్టాడట.

వెం : అలా వుండాలి మావాడిలాగా పెళ్ళాన్ని వెనక వేసుక రాగూడదు.

మీ : ఏమోనమ్మా! మా కాలంలో మే మెరుగం. అత్తగారంటె గడగడలాడే వాళ్ళం. మావారు గూడ ఆమెగారి పక్షమే. నన్ను నోరెత్తనిచ్చేవారు గారు. వారు మహారాజులాగా వెళ్ళిపోయారు. నా కొచ్చినవి ఈ కష్టాలన్నీ చస్తున్నా (వస్త్ర కిరీటం సరిచేసికుంటూ).

పా : కాలం మారిపోయిందండీ వదినె గారూ! యిప్పుడు అత్తల రాజ్యంగాదు, కోడళ్ల రాజ్యం. (నవ్వుతుంది)

మీ : నీకు నవ్వుగానే వుంటుంది వదినా! నీ కోడలేమి అనదు గాబట్టి సంతోషంగా వుంటావు. మా కెలా వస్తుందా సంతోషం.

పా : ఆహా! నా కోడలంటి దాన్నయితే మీరు ఒక్కనాడే బయటికి నెట్టే వాళ్లే. నేను గాబట్టి యింతకాలం నెట్టుక వస్తున్నా గాని.

వెం : ఎవరేమన్నా మా యింట్లో అంత భండాలం ఎవరిండ్లలో వుండదు. ఒక మడి లేదు. మన్ను లేదు. అడ్డమైన గుడ్డలతో నానా గడ్డీ తినేయడమే. చచ్చిపోతున్నా దాంతో వేగలేక.

మీ : మడంటే గుర్తొచింది. నా మడి, శుభ్రం సంగతి మీకు తెలుసుగదా! నిప్పైనా మూడుసార్లు కడిగి పైగా పాలతో శుద్ధిచేసి, మైల అంటకుండ ఉండడానికి పైన నేతితో అభికరించి మరీ పొయ్యి రాజేస్తాను. అట్లాంటిది మొన్నమటుకు మొన్న నేను స్నానంచేసి వస్తూంటె మైలుదూరం నుంచి బరువుబిందె తెచ్చింది గదా అని కాస్త ప్రక్కకి తొలగ గూడదూ! అది లేకపోగా పైగా నన్ను రాచుకపోయింది మా పెద్దకోడలు. నా కడుపులో మండిపోయి బిందెడునీళ్లు ఆ వరసన దాని నెత్తినపోసి మరీ ఊరుకున్నాను.

వెం : మంచిపని చేశారు. నేనయితే బిందె గూడ నెత్తిన పగలగొట్టేదాన్ని.

పా : మీనాకుమ్మగారు కాబట్టి అంత సాహసం చేసింది. మనమలా చేస్తేనా! ఆ రోజే యింట్లోనుంచి శెలవు పుచ్చుకోన వలసి వస్తుంది.

మీ అదేమిటండీ! మీ అబ్బాయిగారు చాల మంచివారు ఆయన మిమ్మల నేమి అనరు. మాకు తెలియదా.

పా : మా అబ్బాయి మంచి అడగక్కర్లేదు. యిన్నాళ్లూ మంచివాడే. పెండ్లాం వచ్చింది నా కెదురు తిరుగుతున్నాడు.

వెం : నిజంగానమ్మా! ఈ రోజుల్లో మడీ మర్యాదలేదుగాని మా కాలంలో చచ్చినట్లు తడిగుడ్డలు కట్టుకోవాల్సిందే! మంచినీళ్లు తేవాల్సిందే! యిప్పుడు విడిచిన గుడ్డలతోటే మంచినీళ్లు తెచ్చి వంట చేయడం. మనం మైల కూడు ఎలా తింటాం చెప్పు చూస్తూ. శాస్త్రం గూడా వప్పుకోదు. పురాణంలో గూడ మొన్న చెప్పారు.

పా : మీకేం! పురాణాలకు, సంకీర్తనలకు పోతారు. అన్ని తెలుసుకుంటారు. నాకు తీరదుగదా! యింట్లోంచి అడుగు తీసి వాకిట్లో పెట్టడానికి కుదరదుగదా? రాత్రి పదిగంటల దాకా చచ్చినట్లు చాకిరీ చెయ్యాల్సిందే...

వెం : నేను మాత్రం ఎప్పుడు పోతున్నాను. మొన్న మాకోడలితో పోట్లాడి సాయంత్రం వంట చేయకుండా పురాణానికి వెళ్ళాను. లేకపోతే నేనయినా పోను.

సు : ఇంతకీ ఆ రోజు వంట ఎవరు చేసినట్లు.

వెం : ఎవరు చేస్తారు? చచ్చినట్లు రాత్రి ఎనిమిదింటికి వచ్చి వాళ్ళకోసరం కాక పోయినా, నా కడుపులో కాల్తుంటే చచ్చినట్లు నేనే చేసుకున్నా. కోడల్లొచ్చి గూడ నాకీ అవస్థ తప్పలేదు. (కన్నీరు తుడుచుకుంటుంది).

మీ : అదేమిటమ్మా! మీ కోడలు చేయలా!

వెం : సరి సరి. అది వంటచేస్తే నేను చెయ్యాల్సిన పనెందుకొస్తుందీ! నేనొచ్చే సరికి ముసుగుపెట్టుక పడుకుంది. అదేమిటే అంటె "నాకు జ్వరం వచ్చింది. తల నొప్పిగా వుంది" అంటూ బిగుసుకుపడుకుంది. తరువాత చచ్చినట్లు నేనేవంట చేసి భోజనానికి పిలచినారా లేదు.

మీ : మీ కొడుకులేడూ! ఆయనేమి అనలా!

వెం : వాడు ఊరిలోలేడు. లేకపోతే దానిపని తేల్చేదాన్ని. భోజనానికి రానంటె నాదేంపోయిందని నేను గూడ వంటయింటికి తాళంపెట్టి మరీ వచ్చి పడుకున్నా. దానికే మర్నాటికి లేవలేని పరిస్థితికొచ్చింది.

పా : రాదూమరి ఉగ్రిపుణ్యానికి కూడు లేకుండ పడుకుంటె.

సు : నిజంగా కామాయమ్మగారు చాల అదృష్టవంతులు సుమండీ! ఆమె కే చీకుచింతలేదు. ప్రొద్దస్తమానం రామా


224 Pages 7 th Edition.

**300 MODEL LETTERS**

in Money's Model Letter-Writer & Business Correspondence.

Price Rs 1—8—0. Postage 0—8—0.

**A. S MONEY & Co.,**

14, Sambier St., Madras-1.

GOVERNMENT OF MADRAS

మద్రాసు సర్కారు ఉత్పత్తి

**కేరళ వాష్‌వెల్ సబ్బు**

(పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది)

పరిశుభ్రంగా, తెల్లగా చలువ చేయుటకు

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్

డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు మద్రాసు వారి ఒక డిజన్.

Sistas KS-29

**ఉక్కు మడత కుర్చీలు**



(హెర్కులిస్ బ్రాండు)

ఒక కుర్చీ వెల రు. 18/-నుండి 10-8-0 కు తగ్గింపబడినది. షాపులు, ఆఫీసులు, ఇండ్లు, రెస్టరెంట్లు వగైరాలకు తగినట్టినది. మీ సమీప మందలి రైల్వేస్టేషన్ పేరు తెలుపుచూ, వెంటనే బలము, నాజూకు గల యీ కుర్చీలకు ఆర్డరు పంపండి.

New York Commercial Company,

Post Bag 1972 Bombay-1.

# అత్తలపార్లమెంటు

యణం, భాగవతం మొదలైన పురాణాలు చదువుకుంటూ, వేళకు వెళ్లి భోజనం చేస్తుంది.

మీ : ఆవిడ మంచితనం నామంచితనం మండినట్లే వుంది. కోడలు మాటకు ఎదురు చెప్పమను ఆవిడ మంచి కనబడుతుంది. ప్రతిదానికి చచ్చినట్లు పడివుంటే అందరి మంచి అలాగేవుంటుంది.

పా : నిజంగా ఆవిడేమంచిది. ఎందుకంటె! వకరిని ఒకటి అనదు. తనొకటి పడదు. మనం అనకుండ ఉండవేం గదా గదా చచ్చి!

మీ : కోడళ్లకి పెత్తనమిచ్చి చచ్చినట్లు కూర్చోవడం గూడ ఒక గొప్పతనమే.

వెం : "కోడలికి పెత్తనమిస్తే కొరివితో తలగోక్కున్నట్లే" నంటూండే వారు మావారు.

పా : యీకాలంలో అంతకంటె చేసేదేమిలేనట్లు కనపడుతుంది.

మీ : చేసేదేమిలేదని ఊరుకుంటె అయినట్లె! కోడళ్ళమాటలు సాగనీయకండా ఉండటానికి ఏదో ఒక వుపాయం చెయ్యాలి. అందుకే సగం నేనిక్కడకు వచ్చింది.

వెం : మనమేనా ఉపాయాలాలోచించేది! ఏడిసినట్లే వుంది! ఏదో దౌర్జన్యంతో కాలం గడుపుకోనటమే మనం చేయాల్సిన పని.

మీ : మీకు తోచకపోతే నే చెపుతా వినండి. మన మందరం ఒక సంఘంగా ఉందాం. ఎవరింట్లో ఏవిధమైన చిక్కు వచ్చినా, ఎవరింట్లో కోడళ్లు అత్తలమీద పోట్లాడినా, అందరం కలసి నిరశనవ్రతం, సత్యాగ్రహం యిత్యాదివి చేసి మన హక్కులు నిలబెట్టుకుందాం.

వెం : చిక్కులంటే!

మీ : చిక్కులంటే యింట్లో కోడళ్ళ చేత ఏవిధమైన తిరస్కారము, చీవాట్లు, మొదలైనవి కలిగితే మన మందరం కలసి పైకార్యక్రమం అమలుపరుద్దాం.

పా : శేష్! బాగుందీ ఆలోచన. ఇవాళ చాలా మంచిరోజు. ఈ దినమే మనం సంఘంగా ఏర్పడుదాం. ఇక కోడళ్ల పెత్తనం సాగనివ్వరాదు.

వెం : ఏర్పడ్డట్లే! మరి మన సంఘంలో క్రొత్తవారిని చేర్చుకొనడానికి అన్ని ప్రయత్నాలు చెయ్యాలి.

మీ : సరే! కార్యక్రమం తరువాత ఆలోచించుదాం. ప్రొద్దుగూక వచ్చింది

వెం : అన్నట్లు మాటల సందడిన ప్రొద్దే మరచాం. వంట వేళయింది.

పా : అయితే! వెళదాంగాని మన సంఘానికి పేరేమి పెట్టుదాం!

మీ : అదే ఆలోచించుదాం.

(వెంకాయమ్మగారి మనుమడు స్కూలు నుంచి వస్తాడు)

మనమడు : ఓ! అత్తల పార్లమెంటు జరుగుతున్నదే! ఎంతసేపటినుంచి? ఏం బిల్లులు ప్యాసుచేశారు?

మీ : అబ్బా యీ కాలపు వాళ్ళందరూ యింతే. వాడుచూడు కుర్రవెధవ.

వెం : మీరూరుకోండి వదినెగారూ! వాడొక్కొ పోకిరీవెధవ.

మీ : నేను మాత్రం ఏమన్నాను. ఏదో వేళాకోళాని కన్నానుగాని (పార్వతమ్మగారి వైపుతిరిగి) ఏమిటి పిన్నిగారేదో తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

పా : మనసంఘానికి పేరేమి పెడదా

(43-వ పేజీ చూడండి)

## అమెరికాలో సూర్యవంశ క్షత్రియులు

సర్. వి. జోన్సుగారు "ఏషియాటిక్ - రిసర్చెస్" (ఆసియాఖండ విషయ పరిశోధనలు) అనే గ్రంథంలో యిలా వ్రాశారు :- దక్షిణ అమెరికాలోని పెరూ దేశమందు "ఇంకా" లు అనే జాతి వారు ఉన్నారు. తాముసూర్య వంశమునకు చెందినవారమని వారు చెప్పకొనుచున్నారు. వారొక పెద్దపండుగను చేసికొనుచుందురు. "రామసీత్వా" పండుగ అని దాని పేరు-దసేరా పండుగ సందర్భములో ఉత్తర హిందూస్థానమందు జరుపబడేటటువంటి "రామచంద్రజీ - కా - మేలా" అను ఉత్సవమువలెనే "పెరూ" దేశంలోని ఇంకాలు జాతివారు "రామసీత్వా" ఉత్సవం చేసుకొంటారు. "రామ సీత్వా" ఉత్సవం అంటె "సీతారాముల ఉత్సవం" అని అర్థం-రాముడు సూర్యవంశజుడనియు, సీతాపతి అనియు, కౌసల్యారాణి కుమారుడనియు వీరు శ్రీరాముని వర్ణించుచున్నారు. దీనినిబట్టి తెలియుచున్న విషయ మేమనగా, ఆసియా ఖండములోని అనేక దూర ప్రాంతాలకు కొందరు భారత దేశంనుంచి బయలుదేరి వెళ్లి రామ కథను తత్సంబంధమైన ఉత్సవాదులనుగూర్చి ప్రచారం చేసి అచట ఆ ఉత్సవాదులను పూజలను అలవాటు చేశారు - ఈవిధంగా ఆసియా ఖండంలోని దూర ప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేసిన భారతీయులే దక్షిణ అమెరికాకు కూడా వెళ్లి అచటస్థిరనివాసులైరని ఊహింపవచ్చును హిందువులు అమెరికాకు వలసపోవుట, శ్రీ రామచంద్రుని అనంతరమే అని నిశ్చయింప వచ్చును-

# అందని రాగాలు

(15-వ పేజీ తరువాయి)

స్పృహ తప్పిపోతున్న రాధాయికీ మాట స్పృహను కల్గించింది. ఆశతో కళ్లు విప్పాడు. అక్క మొహం కనబడలేదు. అమ్మవంకా నాన్నవంకా ఒక్కమారు చూచాడు. ఆ చూపుల కడ్డంగా—ఆశలో నుండి పూర్తిగా నిరాశలోకి జారిపోతున్న ఆ చూపుల కడ్డంగా—బరువైన రెప్పలు కమ్ముకున్నై. ఆ కమ్మికలో 'అక్క ఇల్లు ఇది కాదుగా' అని ధ్వనించింది. కాని ఆ ధ్వని అందరికీ వినబడదు.

*　*　*

అక్క వచ్చేరు వేళైందని అమ్మా నాన్నా ఆశపడుతున్నారు. అప్పటికి పన్నెండు గంటలనుండీ రాధాయిపరిస్థితి క్రమంగా దిగజారిపోయింది. జీవిత స్వభావాలు తెలియకపోయినా కొన్ని నెలలనుండి మాత్రమే జీవించడానికి రిగిన పాపాయి ఆ విషాద వాతావరణా న్నర్థంచేసికోలేకపోయినా అమ్మ ముఖంలోని విచారచ్ఛాయల నేమైనా అర్థం చేసికోగలిగిందేమో కవ్వుమన్నది. పాపాయిని సముదాయిన్తూ అమ్మ రాధాయిని పలుకరిస్తూంది.

రాధాయిలో ఆ వేదన కూడా అంతరిస్తున్నది. బిగువుగా వేడిగా వస్తున్న నిట్టూర్పులు చతికిలబడుతున్నై. నాన్న మళ్లీ డాక్టర్ని తీసుకొచ్చాడు. కాని....అతడు విరిచిన పెదవి అమ్మానాన్నలకు కనబడకపోయినా 'మళ్ళీ వస్తా'వని చెప్పి బయటికి వెళ్లిపోయాడు.

ఒక్కమాటు కళ్లు తెరిచి చూచాడు రాధాయి. ఆచూపుల్లో చలనం జారిపోతూ, అమ్మా నాన్నల హృదయాలను కదిలించి వేసింది. రాధాయి మనఃకోణంలో ఆశ పూర్తిగా చెరిగిపోయిందిʻ...రాదు... అక్క...మళ్ళీ...రాదు...వాళ్లిల్లు.... విడిచి...నా ఇంటికి...మళ్లీ...రాదు...'

"అదుగో అక్క!!" అమ్మ వెర్రిగా కేక వేసింది.

ఉలిక్కిపడ్డ రాధాయికళ్లు కష్టంగా తెరుచుకున్నై. ఎదురుగా అక్క మొహం కనిపించింది లీలగా.

"ఆ..." ఆశ్చర్యాన్ని తెలియజేయడానికో, అక్కను పిలవడానికో తెరుచుకున్న నోరు మళ్ళీ మూతబడలేదు.

...గోడ గడియారంలో 'క్లిక్' ఐపోయి "టిక్కు టక్కు" ఆగిపోయింది...ఆవరించిన నిశ్శబ్దంలో అమ్మా నాన్నల హృదయాలు మాత్రం టప్పుమన్నై.

# అత్తలపార్లమెంటు

(19-వ పేజీ తరువాయి)

మని (కొంచెమాగి) ఆ చిన్నవాడు అన్నట్లు మనసంఘానికి "అత్తలపార్లమెంటు సంఘం" అని పేరుపెట్టుదాం.

వెం : చాలా బాగుంది.

మీ : సరే ఆపేరే పెట్టుదాం. వస్తా పొద్దుగూకవచ్చింది.

పా : మేముగూడవస్తున్నాం, అందరం ఆటేగా వచ్చేది. మనసంఘానికి వెంకాయమ్మ వదినెగారిని ప్రెశిడెంటుగా నియమిద్దాం.

మీ, సు : సరే, మాకూ యిది యిష్టమే.

పా : వెంకాయమ్మ వదినె గారూ! కార్యక్రమం సిద్ధం చేయండి.

వెం : చిత్తం.

మీ, పా, సు : వెళ్లొస్తామండి, మనసంగతి మర్చిపోకండి.

వెం : మంచిది. నే నేనా మర్చిపోయేది.

పా : వెంకాయమ్మగారు అసాధ్యురాలు. (అందరూ నిష్క్రమింతురు)

★

# పత్రిక నేర్పినపాఠం

(37-పేజీ తరువాయి)

పట్టలేనంత నవ్వు వచ్చి ఫక్కున నవ్వేశాను.

ఇంతకూ మేమంతా పత్రిక చూచి నవ్వటానికి గల కారణమేమో, ప్రతివారము "ఆంధ్ర వారపత్రిక" చదివేవారు గ్రహించి ఉంటారు. అలా మీలో చదువనివాళ్లూ, చదివినా మరచిపోయిన వాళ్లూ వుంటారుకనుక, మేము ప్రతిక చూచి నవ్వటానికి గల కారణము వ్రాస్తున్నాను: చదవండి.

ఆ పత్రికలో ఒక కార్టూన్ వుంది. అందులో అచ్చంగా నా చొక్కాలాంటి చొక్కా తొడుక్కొని ఒక అబ్బాయి నిల్చొని వున్నాడు. ఆ చొక్కామీద ఉన్న పాముబొమ్మని చూసి నిజమైన పాము అనుకొని ఒక గద్ద ఆ పోగ్గాణ్ణి తన్నుకుపోతోంది. ఆ బొమ్మని చూచే నవ్వాము మేమందరమ్మూ!

అప్పటికి గాని, నాన్నతో పాటు నాకూ, గద్ద తన్నటానికి కారణము తెలిసిందికాదు. ఇక మీదట ఇక్కడ ఉంటే మంచిది కాదని, నాన్న అమ్మ ఎంత వద్దన్నా వినకుండా మిగిలిన శెలవురోజులు పట్నంలోనే గడపవచ్చునని ఆంధ్రపత్రిక చేత బుద్ధిచెప్పుకొని, మరునాడే 10 గంటల ఎక్స్‌ప్రెస్‌కు టిక్కెట్టు తెప్పించుకొన్నాను. ఇక అప్పటినుంచీ నాకు ఆ 'పూలజాకెట్లు' తొడుక్కోవడమంటే మాచెడ్డభయం వేస్తోంది!

---

తరువాతి నెలలో నాన్న బలవంతాన బావ కాపూరు బదిలీఐంది. ఇప్పు డక్క వాళ్లిల్లు విడిచి, 'రాధాయి ఇంట్లో' నే ఉంటున్నది. ★


## 'ఫైలేర్'

చోదజ్వరములను నివారించి వాపులను పోగొట్టును. చాలమంది రోగులు దీనినివాడి మంచి ఫలితములనుపొందిరి. 1½ నెలలకు సరిపడుమందు రు. 3/-

తోలేటి ఆంజనేయులు & సన్

మారుటేరు, ప. గో. జిల్లా.